విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శనివారం 1, నవంబర్ -2025 4 పేజీలు

ప్రజారోగ్యమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు: ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో వైద్యశాఖ అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ప్రజల ఆరోగ్యాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని, రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి రూ. 25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా అందించే విధంగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. వర్షాకాలం కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, వైద్యశాఖ అధికారులు, పారా

2 లో

సోమశిలకు పోటెత్తుతున్న వరద

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : లక్ష క్యుసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్న ప్రాజెక్ట్ అధికారులు పరవళ్లు తొక్కుతూ పెన్నాకు వస్తున్న వరద ప్రవాహంనదీపరీవాహక లోతట్టు ప్రాంతాలకు పొంచి ఉన్నముప్పుఅధికారులను ,టీడీపీ శ్రేణులను మంత్రి నారాయణ అప్రమత్తం చేశారు. వరదపై ఎప్పటికప్పుడు వివరాలు సేకరిస్తూ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న టీడీపీ నేతలు .అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలి రావాలన్నారు. జాకీర్ హుస్సేన్ నగర్, కిసాన్ నగర్‌లో లోతట్టు ప్రాంతాల్లోని నివాసప్రాంతాలను తాకిన వరద నీరు వరద ప్రభావిత ప్రాంతాల్లోని నిర్వాసితులను పునరావాస కేంద్రాలకు తరలించిన టీడీపీ నేతలు ఎప్పటికప్పుడు వరదనీటిని అంచనా వేస్తూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించినమంత్రిసమన్వయంతో పనిచేసి వరద ముప్పును తప్పించాలని అధికారులను మంత్రినారాయణ ఆదేశించారు.

బీద ఇంటికి మంత్రి పార్థసారథి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : హౌసింగ్, సమాచార పౌర సంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి - కమల లక్ష్మీ దంపతులను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, శాసన మండలి సభ్యులు బీద రవిచంద్ర బి జ్యోతి దంపతులు, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావుతో కలిసిలోని వారి నివాసం నందు పుష్పగుచ్చంతో స్వాగతం పలికి, శాలువాతో సన్మానించారు. తదనంతరం బీద నివాసంలో ఏర్పాటు చేసిన తేనేటి విందులో మంత్రి కొలుసు పార్థసారథి హాజరై పలు అంశాలపై నేతలతో చర్చించారు. పై ఆత్మయ భేటీ లో ఏపీ ఇన్ లాండ్ వాటర్ వేస్ అథారిటీ ఛైర్మన్ జెడ్ శివ ప్రసాద్, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి,మలిశెట్టి వెంకటేశ్వర్లు, ముదిరాజ్ సాధికారిక కన్వీనర్ పిఎల్ రావు, దేవరాల సుబ్రహ్మణ్యం,మేకల సురేంద్ర, కుంకాల నాగేంద్ర, పెన్నా డెల్టా వైస్ చైర్మన్ బీద గిరిధర్, హౌసింగ్ పీడీ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి

నెల్లూరులో ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరులో ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం గుజ్జుల యల్లామందరెడ్డి భవన్లో ఏఐటియుసి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వివేకం రామరాజు ఏఐటియుసి బతాకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ భారతదేశంలో తొలిత ఏర్పడినటువంటి కార్మిక సంఘం ఏఐటియుసి అని నాటి నుంచి నేటి వరకు అటు స్వాతంత్ర పోరాటం ఆ తరువాత కార్మిక సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ ఎన్నో కార్మికుల అనుకూలంగా ఉండే చట్టాలను రూపొందించడంలో కృషి చేసిన కార్మిక సంఘం ఏఐటియుసి అనుటలో అతిశక్తి లేదన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను హరిస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని కార్మికుల దోచుకుంటున్నారనిపక్షాన ఎల్లప్పుడూ నిలబడే ఏకైక యూనియన్ ఏఐటీయూసీ అన్నారు. కార్మికుల కనీస వేతనం 26 వేలు ఉండాలని సుప్రీం కోర్టు ప్రకటించినా పట్టించుకోవడం లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై మండిపడ్డారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎనిమిది గంటల పని విధానాన్ని ప్రక్కకు పెట్టి 10 గంటల పని విధానాన్ని ప్రవేశ పెట్టడం సరైనది కాదని దీనిపైన అన్ని కార్మిక సంఘాలు సమైక్యంగా పోరాటం చేయవలసిన సమయం ఆసన్నమైనదని సాయి

2 లో

దేశ సమైక్యతకు ప్రతీక సర్దార్ పటేల్ : వీసీ అల్లం శ్రీనివాసరావు

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు: భారతదేశపు ఉక్కు మనిషి, దేశ సమైక్యతా శిల్పి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం నెల్లూరులో ఘనంగా కార్యక్రమం జరిగింది. విక్రమ సింహపురి యూనివర్సిటీ జాతీయ సేవా పథకం, మై భారత్ నెల్లూరు ఆధ్వర్యంలో విఆర్‌సి మైదానం నుండి కరెంట్ ఆఫీస్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం కరెంట్ ఆఫీస్ సెంటర్‌లోని సర్దార్ పటేల్ విగ్రహం వద్ద యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య శ్రీనివాసరావు మాట్లాడుతూ "దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ పటేల్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం. భారత స్వాతంత్ర్య పోరాటంలోనూ, దేశ సమీకరణలోనూ ఆయన చూపిన దృఢ సంకల్పం, నాయకత్వం నేటికీ మార్గదర్శకం. పటేల్ చూపిన దేశభక్తి,నిజాయితీ, క్రమశిక్షణ, సేవా భావాలను విద్యార్థులు అలవరచుకోవాలి. అదే ఆయనకు అర్పించే నిజమైన నివాళి" అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వై.ఓ. నందన్ మాట్లాడుతూ "సర్దార్ పటేల్ దేశ ఐక్యతకు ప్రతీక. ఆయన చూపిన పరిపాలనా దృక్పథం, క్రమశిక్షణ నేటికీ ప్రభుత్వ వ్యవస్థకు ఆదర్శంగా నిలుస్తోంది. యువత ఆయన చూపిన మార్గంలో నడిస్తే

దేశం మరింత బలపడుతుంది. ప్రతి పౌరుడు దేశ ఏకతా, సామరస్య భావనతో ముందుకు సాగాలి" అని అన్నారు. ఆర్ఐఓ వారప్రసాద్ మాట్లాడుతూ "పటేల్ చూపిన జాతీయ ఏకతా భావం, నాయకత్వ నైపుణ్యం యువతకు స్ఫూర్తి. దేశ సమైక్యతను కాపాడే దిశగా ప్రతివిద్యార్థిచైతన్యవంతుడిగా మారాలి"అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ యూత్ వెల్ఫేర్ఆఫీసర్డా. ఎ. మహేంద్ర రెడ్డి, యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. కె. సునీత, యన్ ఎస్ ఎస్ సమన్వయకర్త డాక్టర్ అల్లం ఉదయ శంకర్, యన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్, డాక్టర్ బివి సుబ్బారెడ్డి, డాక్టర్ శంకర్, డాక్టర్ సుచరిత, మై భారత్ సమన్వయకర్తలు ఎన్.కె. యశ్వంత్, సుబ్రహ్మణ్యం రెడ్డి ,వై ఫణి రాజు, ఎల్. రాజశేఖర్, యూనివర్సిటీ అధ్యాపకులు, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుపేదలు లేని రాష్ట్రాన్ని నిర్మించడమే చంద్రన్న లక్ష్యం..

అధికారులను అభినందించిన..కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర-కావలి : నిరుపేదలు లేని రాష్ట్రాన్ని నిర్మించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యం అని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ స్టేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా 8 కుటుంబాలను దత్తత తీసుకొని వారి జీవన ఉపాధి కోసం తోపుడు బండ్లను అందజేశారు. ఆ కుటుంబాలకు ఏమి అవసరం వచ్చిన అండగా ఉంటామని అన్నారు. కావలి నియోజకవర్గం లో దాతలు ముందుకు వచ్చి పేదలను దత్తత తీసుకొని ఆర్థికంగా అభివృద్ధి పరిచాలని ఎమ్మెల్యే కోరారు. ఇలాంటి మంచి పి4 పథకం

ద్వారా బంగారు కుటుంబాలను ప్రభుత్వం, ప్రయివేట్, ప్రజలు ఆర్థికంగా వెనుకబడిన వారిని దత్తతు తీసుకొని వారికీ విద్య, ఆరోగ్యం, ఆర్థిక,జీవన ఉపాధికి సహకారం అందించేలా తీసుకు రావడం మంచి పరిణామం అన్నారు. దాతలు ముందుకు వచ్చి సహకారం అందిస్తే రాష్టంలో పేదవాడు ఉండరని తెలిపారు. 8 మందికి జీవన ఉపాధి కల్పించిన ఎక్సైజ్ సీఐ సుంకర శ్రీనివాసులు, ఎస్సైలు ప్రసన్న కుమార్, భాష వలి వారి సిబందిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, బోగోలు మండలం టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరావు,టిడిపి యువ నాయకులు రావి విజయ్, బిట్రగుంట వెంకట్రావు,వల్లేరి కిరణ్ కుమార్..పి ఫోర్ సభ్యులు సత్యానంద్ వారి బృందం పాల్గొన్నారు..

ప్రజారోగ్యమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే ఇంటూరి

(మొదటి పేజీ తరువాయి)

మెడికల్ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి, గ్రామ స్థాయిలో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.గ్రామాల్లో ఉద్యోగ నిర్వహణలో మీకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువచ్చినచో పరిష్కరిస్తానని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లకు పారామెడికల్ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలకు ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ పి.రమేష్, సి.హెచ్.ఓ జి. శ్రీనివాసరావు నియోజకవర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. స్టోన్ హౌస్ పేటలో ఏఐటియుసిని నాడు రామకోటయ్య సీతాళం కిష్టయ్య, గండ˘వరం సీతారామిరెడ్డి, రామయ్య బివి చలం, రామరాజుల నాయకత్వంలో ఎంతో బలమైన సంఘంగా తీర్చిదిద్దారని గుర్తు చేశారు.ఏఐటియూసి జిల్లా అధ్యక్షుడు జిలాని ఖాన్ మాట్లాడుతూ చీకాగో నగరంలో 8 గంటల పని కోసం ఎంతో మంది కార్మికులు తమ రక్తాన్ని చిందించారన్నారు. ఎఐటీయూసి జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్ మాట్లాడుతూఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుకాలరాస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి నందిపోగు రమణయ్య ప్రజానాట్యం మండలి గాయకులతో కలిసి కార్మికుల సమస్యలపై ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాలపై పాడిన పాటలు కార్మికులను విశేషంగా ఆకర్షించాయి.ఈ కార్యక్ర మంలో రైతు సంఘంజిల్లా అధ్యక్షులు శాన్వాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు లీలా మోహన్‌లు, ఏఐటియుసి నాయకులు రమణయ్య, చెన్నయ్య,సురేష్, కొండారెడ్డి, కోటి, సురేంద్ర, అశోక్, శ్రీనివాస్ రావు, సుధాకర్, విరహత్ అలీ మహిళా సంఘం కో- కన్వీనర్ శిరీష ప్రజానాట్యమండలి నాయకులు తళ్ళుసీనయ్య,రషీద్ తదితరులు పాల్గొన్నారు.

పొదలకూరులో ఘనంగా పోలీసు అమరవీరుల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - పొదలకూరు :పొదలకూరులో శుక్రవారం పోలీసు అమరవీరుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు పొదలకూరు సిఐ శివరామకృష్ణారెడ్డి, ఎస్ఐ హనీఫ్ ల ఆధ్వర్యంలో జరిగాయి. వేడుకల్లో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పెద్ద సంఖ్యలో ప్రజలు, యువత పాల్గొని రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌లు, డాక్టర్లు పాల్గొన్నారు.

శానిటేషన్‌పై దృష్టి పెట్టండి

విశాలాంధ్ర-ముత్తుకూరు : తుఫాను వచ్చి ఆగిపోయినందున అక్కడక్కడ నిల్చున్న నీళ్లలో దోమలు పెరగకుండా బ్లీచింగ్ వేయించాలని, అలాగే డబుల్ శానిటరింగ్ చేయించాలని, మం చిరెడ్డి ట్యాంకులను కూడా డబల్ క్లోరినేషన్ చేసి సరఫరా చేయాలని జిల్లా పంచాయతీరాజ్ అధికారి శ్రీధర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి లకు సూచించారు. శుక్రవారం ఆయన జిల్లా వ్యాప్తంగా శానిటేషన్ పై ర్యాండమ్ పెంచేందుకై పర్యటన చేస్తున్నట్టు ఆయన తెలిపారు. అలాగే డబుల్ శానిటేషన్ చేయించాలని, ఎస్సీ ఎస్సీ కాలేజీలలో డ్రైనేజీ సిస్టం కూడా సక్రమంగా సర్వేల చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగమణి, ముత్తుకూరు పంచాయతీ కార్యదర్శి శిఖామణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోలీసుల అమరవీరుల సంస్కరణ వారోత్సవాలు

విశాలాంధ్ర-కందుకూరు :పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాలలో బాగంగా శుక్రవారం కందుకూరు పట్టణ పోలీసు స్టేషన్ నుండి ఎన్టీఆర్ కూడలి వరకు ర్యాలీని ఏర్పాటు చేశారు. ఈ ర్యాలీ నందు అమర వీరులను సంస్మరించుకుంటు 2 నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న వారికి అమరులైన వారి గురించి కందుకూరు డీఎస్పీ వివరించారు.ఈ ర్యాలీలో కందుకూరు పట్టణ ప్రజలు, ప్రకాశం కాలేజీ విద్యార్థులు, గాయత్రి కాలేజీ విద్యార్థులు, కందుకూరు డీఎస్పీ, కందుకూరు సీఐ, గుడ్లూరు సిఐ, కందుకూరు పట్టణ, కందుకూరు గ్రామీణ, ఉలవపాడు, గుడ్లూరు, లింగసముద్రం. వి వి పాలెం ఎస్సైలు, అన్ని పోలీస్ స్టేషన్లు సిబ్బంది పాల్గొన్నారు.

నువ్వురుపాడులో పౌర హక్కుల దినోత్సవం

విశాలాంధ్ర- ఆత్మకూరు:ఆత్మకూరు మండలం లోని నువ్వురు పాడు గ్రామపంచాయతీ లోని ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవంలో ఎంపీడీవో రఫీ ఖాన్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఎంపీడీవో రఫీ ఖాన్ మాట్లాడుతూ ప్రతి నెల చివరి రోజున మండలంలోని ఒక ఎస్సీ కాలనీలో లేదా ఎస్టీ కాలనీలో పౌర హక్కుల దినో త్సవం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏమనగా ఎస్సీ,ఎస్టీల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి సంక్షేమం కోసం అమలుపరుస్తున్న పథకాల గురించి వివరించారు.అంటరాని వారిగా పరిగణించడం నేరమన్నారు.కార్యక్రమంలో కాలనీవాసులు సైడ్ డ్రైన్స్ కావాలని అడుగగా ఎంపీడీవో రఫీ ఖాన్ మంజూరు చేస్తామని మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫీ ఖాన్, రెవెన్యూ ఆర్.ఐ కొండయ్య, నువ్వురు పాడు తెలుగుదేశం పార్టీ యువత నాయకుడు వీరపురెడ్డి సుదర్శన్ రెడ్డి, గ్రామస్థాయి అధికారులు మరియు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

వాలంటీర్లను చిన్నచూపు చూస్తున్న చంద్రబాబు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ముఖ్యంగా వాలంటీర్లను చాలా చిన్నచూపు చూస్తున్నారని ఎన్నికల ప్రచారాల్లో మాత్రం మీకు ఉద్యోగాలు ఇస్తానని భరోసా ఇస్తానని చెప్పిన ఈయన ఈరోజు వాలంటీర్లు కేవలం రెండు గంటలు పనిచేసి ఐదు వేల రూపాయలు తీసుకుంటున్నారని కబుర్లు చెప్పడం సరికాదని ఆంధ్రప్రదేశ్ వాలం టీర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉభయం భాష అన్నారు శుక్రవారం నెల్లూరులోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం రెండు గంటల పని చేస్తున్నారని చంద్రబాబు నాయుడు అబద్ధాలు చెప్పడం సరికాదని అబద్ధాలకు ప్రతిరూపం ఏదైనా ఉందంటే అది చంద్రబాబు నాయుడు అని ఆయన ఆరోపించారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మున్నా మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కూటమి పాలకులు ఈరోజు గత ప్రభుత్వం కంటే ఇంకా దర్శనంగా నిర్లక్ష్యంగా ముఖ్యంగా యువతను నిర్లక్ష్యం చేస్తున్నారని ఎక్కడ వారు చెప్పిన విధంగా డీఎస్సీ లేదు ఉద్యోగ నియామకులు లేదు ఏమీ లేకుండా యువతను రోడ్లో మీద పడేవిధంగా చేస్తున్నటువంటి మీరు మల్ల వాలంటీర్లను విమర్శ చేయడం సరి కాదని ఇప్పటికైనా మీ పంద మార్చుకొని వాలంటీర్లకు తక్షణం ఎన్నికల ప్రచారంలో చెప్పిన విధంగా నియామకాలను ఇవ్వాలని అదేవిధంగా వాలంటీర్లను పై మీరు చేసిన కామెంట్స్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో వాలంటీర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్కె నాగూర్ భాష నెల్లూరు జిల్లా వాలంటీర్ల సంఘం నాయకుడు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు నిత్యవసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర -మనుబోలు : మనుబోలు మండలం లక్ష్మీ నరసాపురం గిరిజనలకు నిత్యవసర సరుకులను సర్పంచ్ సునీల్ చేతుల మీదుగా శు క్రవారం పంపిణీ చేయడం జరిగింది. ప్రకృతి వైపరీత్యాలలో భాగంగా తుఫాను సంబంధించిన నిత్యవసర సరుకులు అందజేసి తమ బాధ్య తను నిర్వహించుకున్నారు. నిత్యవసర సరుకులు పంపిణీ పై ఎస్టీలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కృష్ణమ నాయుడు, దశయ్య ,డిప్యూటీ తాహసిల్దార్ ప్రదీప్, పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీలను ప్రైవేట్‌కు అమ్మటం దారుణం

వైయస్సార్సీపి ఇంచార్జి బుర్రా మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-వలేటివారిపాలెం :మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంత కాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ గారు పాల్గొన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వెనక్కి తగ్గేదాకా వైయస్సార్సీపి పోరాడుతుందని ఈ సందర్భంగా తెలియ జేస్తున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేగా వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యులు, చింతలపూడి రవీంద్ర, చౌడబోయిన యానాది, వైకాపా పార్టీ జిల్లా రైతు వింగ్ వైస్ ప్రెసిడెంట్ కట్టా హనుమంతరావు, మండల మహిళా అధ్యక్షురాలు వంకదారి కామేశ్వరి, గుత్తా గోపి, పొట్టేళ్ళ కృష్ణయ్య,ఇరపని అంజయ్య, ప్రగడ రవి, బచ్చు తిరుపాలు, రూపినేని వెంకటేశ్వర్లు, బచ్చు శ్రీనివాసరావు, ముతకని ఏడుకొండలు, గుర్రం పున్నయ్య, టెంకం ప్రసాద్, టెంకం కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ తర్వాత జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి

విశాలాంధ్ర -మనుబోలు: తుఫాన్ వచ్చిన తర్వాత జాగ్రత్తలు తప్పని సరిగా పాటించాలని ప్రభుత్వ వైద్యాధికారిణి డాక్టర్ మొహసీన అన్నారు. మనుబోలు ప్రభుత్వ వైద్యశాలలో శుక్రవారం మీడియాతో మాట్లాడారు. తుఫాన్ వచ్చిన తర్వాత నిలువలను తొలగించాలన్నారు. వాటర్ ను క్లోరినేషన్ చేయించాలన్నారు. బ్లీచింగ్ పౌడర్ చలించాలని సూచించారు. దోమల వల్ల డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు ప్రబల తాయన్నారు. ఆమె వెంట హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణయ్య ,శ్రీ రమ్య, జయలక్ష్మి రాజేశ్వరి తదితరులు ఉన్నారు.

పెన్నా పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి పిలుపు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :సోమశిలకు పోటెత్తుతున్న వరద అధికారులు అప్రమత్తంగా ఉండి ఎటువంటి నష్టం వాటిల్లకుండా చూడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి ప్రభుత్వ అది కారులను కోరారు. సోమశిల నుండి ఒక్కసారిగా లక్ష క్యుసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లుప్రాజెక్ట్అధికారులు. ప్రకటిం చారని దీనివలన పరవళ్లు తొక్కుతూ పెన్నాకు వస్తున్న వరద ప్రవా హం అధికంగా వచ్చేందుకు అవకాశం ఉన్నందున నెల్లూరు నగరంలోని వెంకటేశ్వరపురం జనార్దన్ రెడ్డి నగర్ భగత్ సింగ్ కాలనీ కిసాన్ నగర్ తదితర ప్రాంతాలలో ఈ ప్రభావం అధికంగా ఉండేందుకు అవకాశం ఉందని,నదీ పరీవాహక లోతట్టు ప్రాంతా లకు ముప్పు వాటిని అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తం కావాలని అదేవిధంగా స్థానిక ప్రజలు వెంటనే తమ నివాసాలను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగిన సాయి ఒక ప్రకటనలో ప్రజలను కోరారు ముఖ్యంగా నెల్లూరు నగరంలోని వెంకటేశ్వరపురం జనార్దన్ రెడ్డి కాలనీ భగత్ సింగ్ నగర్ లో ఉండే సిపిఐ కార్యకర్తలు ఈ విషయంపై తక్షణం అక్కడ ఉన్న ప్రజలకు తెలియజేస్తూ వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులకు కూడా సహకారంఅందించాలని సిపిఐ పిలుపునిస్తుందని అన్నారు.

మాలకొండలక్ష్మీనరసింహాస్వామి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : పవిత్రపుణ్యక్షేత్రం అయిన మాలకొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంనకు సంబందించిన 07-08-2025నుండి 31-10-2025భక్తులు సమర్పించిన హుండీలు లెక్కింపు ద్వారా రూ.1,02,56,994 ఆదాయం వచ్చినట్లు ఆలయకార్య నిర్వాహనాధికారి ఎస్.చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం మాలకొండ కొండ పైన ఉన్న దేవస్థానం కళ్యాణ మండపంలో 07-08-2025నుండి 31-10-2025కు సంబందించిన హుండీ లు తెరిచి లెక్కించ్చినట్లు తెలిపారు. హుండీ ల ద్వారా రూ.1,02,56,994 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా అన్నదానహుండీ లు ద్వారా రూ.3,63,776, బంగారం 120గ్రాముల90మిల్లీ గ్రాములు, వెండి 872 గ్రాముల48మిల్లీ గ్రాములు, యూ ఎస్ డాలర్స్ - 8,125పౌండ్స్,286రియాజ్,110 దిర్హామ్స్ వచ్చినట్లు తెలిపారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం : విద్యుత్ శాఖ

విశాలాంధ్ర- ఆత్మకూరు:ఆత్మకూరు టౌన్ 11 పంట వీధి పీటర్ లో వాటర్ వర్క్స్ దగ్గర లైన్ ఏ బి పెట్టడం జరుగుతుంది. కావున ఈ మరమ్మత్తుల నేపథ్యంలో రేపు శనివారం అనగా 01.11.2025న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నాగేంద్రపురము మరియు టెక్కే ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. కావున ప్రజలు విద్యుత్ అసౌకర్యానికి సహకరించాల్సిందిగా కోరారు.

పిఏసిఎస్ రైతులకు యూరియా పంపిణీ

విశాలాంధ్ర-కలువాయి: మండల కేంద్ర మైనకలువాయి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘము ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు యూరియా పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా ఏ ఓ కళ రాణి, కూటమి నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో యూరియా కొరత లేదని ప్రతి రైతు యూరియా కార్డ్ కలిగివుండాలని, రైతులు యూరియాని కావలిసిన మోతాదు లోనే పైరుకు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలువాయి టి డి పి మండలాధ్యక్షులు చల్లా రఘురామి రెడ్డి, పిఏసిఎస్ చెర్మన్ జగదల్ నాయుడు, కూటమి నాయకులు, గోనుగుంట వెంకటేశ్వర్లు నాయుడు,దండు పెంచలయ్య, పెరంకొండ మనోహర్, గ్రంధి సురేష్, అల్లంపాటి వేణుగోపాల్ రెడ్డి, కలువాయి చెరువు నీటిసంఘం అధ్యక్షులు,చల్లా విజయ భాస్కర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారిని చల్లా కళరాణి, రైతులు పాల్గొన్నారు.

తుఫాను బాధితులకు నిత్యావసర సరుకులు అందజేత

విశాలాంధ్ర-కందుకూరు: తూఫాన్ బాధితులకు ఏపీఈడబ్ల్యూఐడి సి,డైరెక్టర్ పోకూరి. రాంబాబు ,పట్టణ టీడీపీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు ,వార్డు అధ్యక్షులు పువ్వాడి కోటయ్య,మొనపాటి సుబ్బరాజు వేముల ఫణి, తెలుగు యువత ఉపాధ్యక్షులు గుర్రం మధు,భవనాశి వెంకటేశ్వర్లు, యర్రా మునలయ్య , షేక్ కాలేషా, ప్రొఫెషనల్ వింగ్ నియోజకవర్గ కన్వీనర్ పువ్వాడి మౌనిక, పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ మయూరి కంసాని,పట్టణ కార్యదర్శి షేక్. రసూల్ బీ,యర్రా మధు, చింతగుంపల మనోజ్, 3వ వార్డు విఆర్ఓ మెండా శివన్నారాయణ, 4వ వార్డు అధ్యక్షులు చల్లా మహేంద్ర, 25 కేజీల బియ్యం, సరుకులు, కూరగాయలు పంపిణి చేశారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ఆత్మకూరు:ఏఐటీయూసీ ఆ106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆత్మకూరు పట్టణం మున్సిపల్ ఆఫీస్ సెంటర్‌లో ఆత్మకూరు పట్టణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యామాల మధు విచ్చేసి ఏఐటీయూసీ జండాను ఎగురవేసి, అనంతరం కేక్ కట్ చేసి కార్మికులకు పంచి పెట్టారు. ఈ సందర్బంగా యామాల మధు మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ నిరంతరం పోరాటాల నిర్వహిస్తుందని, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పోరేట్ వ్యక్తులకు ఊడిగం చేస్తూ కార్మికుల పట్లనిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ వ్యక్తులకు రెడ్ కార్పెట్ వేయడం మాని వేసి కార్మికుల సంక్షేమం కోసం కార్మికుల అభివృద్ధికి తోడ్పడకుంటే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికు లంతా ఐక్యంగా పోరాటాలు నిర్వహించి,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ టౌన్ కార్యదర్శి జంగం నాగరాజు,సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఇండ్ల అంకమ్మ, ఏఐటీయూసీ నాయకులు బెల్లంకొండ హాజరత్తయ్య, కుమ్మరి కుంట నాగేంద్ర, రమణయ్య, కొండయ్య, మంగళపూరి పెంచలయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

బండేపల్లిలోవిజిలెన్స్ అవగాహనా వారోత్సవాలు

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలం బండేపల్లి గ్రామంలో పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవం శుక్రవారం నిర్వహించారు.బండేపల్లి గ్రామంలో వీధి నాటకం వేశారు.ఈ సందర్భంగా సంస్థ చీఫ్ మేనేజర్ దినేష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలంతా అవినీతి నిర్మూలనలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని, నిజాయితీతో నడుచుకోవాలని సూచించారు.స్థానిక కళాకారులు ప్రదర్శించిన వీధి నాటకం ద్వారా "విజిలెన్స్ మనందరి బాధ్యత" అనే సందేశాన్ని ప్రజలకు చేరువ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ వల్లాల అశోక్, హెచ్ఆర్ విజిత్ కుమార్, ఉడత మస్తానయ్య,ఉడతా రవి, మల్లికార్జున గ్రామస్తులు, ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - పొదలకూరు :మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బిరదవోలు చెర్లోపల్లి లో శుక్రవారం సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు.దేశభక్తుడు, త్యాగశీలి, ధీరశాలి భారతదేశాన్ని ముక్కలు కాకుండా భారత జాతిని నిర్మించాడని వక్తలు పేర్కొన్నారు.దేశ ఐక్యతే సిసలైన స్వాతంత్ర్యమని నమ్మి 562 సంస్థానాలను దేశంలో విలీనం చేసి దేశ ఐక్యతకు ఎంతగానో కృషి చేసిన ఉక్కుమనిషి భారత తొలి ఉప ప్రధాని మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్ రావు, సుబ్బారావు, అంగన్వాడి టీచర్ పెంచలమ్మ పాల్గొన్నారు.

కండలేరు మట్టికట్ట పటిష్టతకు నిధుల కొరకు సహకరించండి

విశాలాంధ్ర - పొదలకూరు : ఎంపీ బీద మస్తాన్ రావు కు బిజెపి నమామిగంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు.కండలేరు ఎర్త్ డ్యాం 11 కిలోమీటర్ల మట్టి కట్ట నిర్మాణం 30 సంవత్సరాలయ్యింది. డ్యాం సాధారణ మెయింటెనెన్స్ లో భాగంగా మట్టి కట్టను పటిష్ట(స్ట్రెంగ్తన్)పరిచాల్సి ఉంది. కండలేరు డ్యాం అంతర్రాష్ట్ర ప్రాజెక్టు అయినందున నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీకి రమేష్ విజ్ఞప్తి చేశారు.

పోలీసుల త్యాగాలు చిరస్మరణీయం : ఎమ్మెల్యే కాకర్ల సురేష్

విశాలాంధ్ర-ఉదయగిరి : పోలీస్ వీరుల త్యాగాలు చిరస్మరణీయం అని స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో జాతీయ పోలీస్ సంస్కరణ ఐక్యత వారోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి విధి నిర్వహణలో 36వేల మంది పోలీసులు అమరులయ్యారని తెలిపారు. మొదటిగా బస్టాండ్ సెంటర్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం సీఐ ఎన్ వెంకట్రావు ఆధ్వర్యంలో జరిగింది. నోవా బ్లడ్ సెంటర్ వారి సహాయంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు స్వచ్ఛందంగా రక్తదానం చేసిన రక్తదాతలను ఎమ్మెల్యే అభినందించారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న స్థానిక ఎస్సై శీను దుత్తలూరు ఎస్సై ఆదిలక్ష్మి 8 మండలాల పోలీస్ సిబ్బంది నోవా బ్లడ్ సెంటర్ వాలంటీర్లు తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శాఖవరంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : మండలంలోని శాఖవరం పంచాయతీలో శుక్రవారం ఈఓపిఆర్ డి నారాయణ రావు ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపట్టారు. మొందా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు గ్రామాలు మురికి కూపాలుగా మారాయి ఈ నేపథ్యంలో ప్రభుత్వం చేపట్టిన సూపర్ క్లోరినేషన్ -సూపర్ శానిటేషన్ కార్యక్రమంలో భాగంగా ప్రధాన వీదులు, నివాసాల ప్రాంగణాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించడంతో పాటు దోమలు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ చల్లించారు.ప్రజలు తీసుకోవాల్చిన జాగ్రత్త, చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది,ఏఎన్ ఎం లు, క్లాక్ మిత్రాలు తదితరులు పాల్గొన్నారు.

దండు ఏడుకొండల మృతికి సోమిరెడ్డి నివాళి

విశాలాంధ్ర-ముత్తుకూరు :పీడత పోలూరు టిడిపి సీనియర్ కార్యకర్త దండు ఏడుకొండలు అనారోగ్యంతో మృతి చెందడంతో శుక్రవారం దుద్దపాడులోని ఆయన నివాసం వద్ద ఉన్న ఏడుకొండలు మృతదేహం వద్ద సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఇది సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఏడుకొండలు గత కొన్ని నీళ్లుగా పార్టీకి ఎనలేని సేవలందించారని ఆయన తెలిపారు. స్థానిక టిడిపి నాయకులు దండు శ్రీనివాసులు, పెంచలయ్య, కరీముల్లా తదితరులు కూడా ఏడుకొండలు మృతదేహం వద్ద నివాళులర్పించారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి

విశాలాంధ్ర-ముత్తుకూరు :ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను వెంకటాచలం మండలం ఇడిమేపల్లి జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా ఆయన స్వాతంత్ర పోరాటంలో స్వాతంత్రం వచ్చాక దేశంలో స్థిరత్వంకి ఆయన చేసిన సేవలను కొనియాడారు. నేటి యువత ఆదర్శంగా తీసుకుని సమాజానికి దేశానికి సేవలందించే విధంగా మంచి పౌరులుగా తయారవుతారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పినిశెట్టి మల్లికార్జున్ పోట్లూరు సుబ్రహ్మణ్యం స్థానిక గిరిజనులు పాల్గొన్నారు.

మియావాకి వనం ఏర్పాటుకు సన్నాహాలు.

విశాలాంధ్ర-కందుకూరు:టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కందుకూరులో మియా వాకి వనాన్ని ఏర్పాటు చేసే కార్యక్రమం చురుకుగా సాగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవికుమార్ మరియు స్కందపురి సేవా సమితి కన్వీనర్ పువ్వాడ మౌనిక తెలిపారు. కళాశాల విద్యాశాఖ, ఆంధ్ర ప్రదేశ్ వారి అనుమతితో, స్కందపురి సేవాసమితి టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తో కుదుర్చుకున్న ఎంవోయూ లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్టు వారు తెలిపారు. కళాశాల ప్రాంగణంలో 1.5 ఎకరాల విస్తీర్ణంలో ఒక అడవితరహాలో మొక్కలను దగ్గరగా, దట్టంగా నాటి పెంచేటువంటి మియావాకి ప్రక్రియ ద్వారా ఈ వనాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వృక్ష శాస్త్ర అధ్యాపకులు, డాక్టర్ ఎన్. తిరుపతి స్వామి, శ్రీ బాలు నాయక్, కళాశాల అధ్యాపకులు డాక్టర్ పి. రాజగోపాల్, శ్రీ జి బ్రహ్మయ్య, డాక్టర్ ఎన్వి శ్రీహరి, రత్న కరుణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యవసర సరుకులు పంపిణీ -తహశీల్దార్ వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: మొంథా తుఫాన్‌లో భాగంగా పునరావాస కేంద్రాలలో ఉన్న బాధితులకు నిత్యావసర వస్తువులను అందజేశారు. దామర మడుగు, కళయకాగోళ్ళు, శ్రీరంగరాజపురం గ్రామలలో ఉన్న షాపు నంబర్ 17, షాపు నంబర్ 23 స్థానిక ప్రజాప్రతినిదులు, ఎంపీడీఓ, సి ఎస్ డి టి, ఆర్ ఐ, వీఆర్వో లతో కలిసి పంపిణీ చేసినట్లు బుచ్చిరెడ్డిపాలెం తహశీల్దార్ అంబటి. వెంకటేశ్వర్లు తెలిపారు.

సమయపాలన పాటించని సిబ్బందిపై చర్యలు :ఎంపిడిఓ.శంకరరావు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : సమయ పాలన పాటించని సచివాల యం సిబ్బంది పై కఠిన చర్యలు తప్పవని ఎంపిడిఓ వై.శంకరరావు సిబ్బందిని హెచ్చరించారు. శుక్రవారం వలేటివారిపాలెం మండలం లోని బడేవారి పాలెం, నేకునాంపురం సచివాలయాలను ఎంపిడిఓ వై. శంకరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టికను పలు రిజిస్టర్‌లను పరిశీలించారు. 10:50 నిముషాలకు హాజరు కాని సచివాలయం సిబ్బందికి మెమోలు జారీ చేశారు.

ఘనంగా చంచల బాబు యాదవ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక చెంచురామయ్య నగర్‌లోని చంచలబాబు యాదవ్ అతిధి గృహంలో మాజీ జడ్పీ చైర్మన్, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పొన్నెబోయిన చెంచల్ బాబు యాదవ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కార్యకర్తలు చంచల బాబు యాదవ్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న జల్సా యాదవ్ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు కొలనుకుదురు గ్రామానికి కాకాణి పూజితమ్మ రాక

విశాలాంధ్ర:-మనుబోలు: మండలంలోని కొలనుకుదురు గ్రామానికి శనివారం సాయంత్రం నాలుగు గంటలకు రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజితమ్మ రానున్నారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి వైస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పంచాయతీ ప్రజలు, మీడియా ప్రతినిధులు విచ్చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

పోలినేనిపాలెంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : మండలంలోని పోలినేనిపాలెం గ్రామంలో మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాల కారణంగా రోడ్లకు ఇరువైపుల మురుగు నీరు నిల్వ ఉన్న చోట నీటిని తొలగించి దోమలనివారణ కు గ్రామ సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి ఎంపీటీసీ సభ్యులు చింతలపూడి రవీంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ ప్రధాన వీధులన్నీ బ్లీచింగ్ చల్లించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, అనుమోలు సుబ్బారావు కార్మికులుతదితరులు పాల్గొన్నారు.

పౌర హక్కులపై అవగాహన

విశాలాంధ్ర-కలువాయి :ఎస్సీ ఎస్టీలకు పౌర హక్కుల పై ప్రతినెల నిర్వహించే కార్యక్రమం మండలంలోని తోపు గుంట అరుంధతి వాడలో నిర్వహించారు. అధికారులు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో తాసిల్దార్ డి. వెంక టేశ్వర్లు, ఎంపీడీవో ఎ. శైలజ, ఆర్ఐ సునీల్, సూపర్వైజర్ రాజేశ్వరి, వీఆర్వో అరుణ పాల్గొన్నారు.

నిరంతరం కార్మికుల పక్షాన పోరాడే సంఘం ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కందుకూరు : స్వాతంత్రానికి ముందు నుండి స్వాతంత్రం తదుపరి శతాబ్దం పైగా కార్మికుల పక్షాన ఉద్యమిస్తున్న ఏకైక కార్మిక సంఘం ఏఐటియుసి సిపిఐ జాతీయ నాయకులు రావుల వెంకయ్య పేర్కొన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐటియుసి వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఏఐటియుసి కందుకూరు నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు ఆనందమోహన్ మురళి ఆధ్వర్యంలో శుక్రవారం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అఖిలభారత రైతు సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి సిపిఐ జాతీయ నాయకులు రావుల వెంకయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఏఐటియుసి జెండాను పెయింటర్ వర్కర్ సీనియర్ నాయకులు రవి ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం రావుల వెంకయ్య మాట్లాడుతూ కార్మికుల కనీస వేతనం హక్కులు స్వేచ్ఛ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాలక పక్షాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తుందన్నారు. భవిష్యత్తులో సైతం కార్మికుల పక్షాన 82సి ఎన్ని శతాబ్దాలు అయినా ఉద్యమిస్తుందని అన్నారు కార్యక్రమంలో సిపిఐ నాయకులు దుర్గా ప్రసాద్ ఉప్పుటూరి మాధవరావు లక్ష్మీనారాయణ శీను రామయ్య తదితరులు పాల్గొన్నారు

ఎస్‌జిఎఫ్ డివిజినల్ టోర్నమెంట్

విశాలాంధ్ర- ఆత్మకూరు: ఆత్మకూరు జూనియర్ హైస్కూల్‌లో ఎస్‌జిఎఫ్ డివిజనల్ లెవెల్ టోర్నమెంట్ క్రీడా కార్యక్రమ ప్రారంభోత్సవంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టీడీపీ నాయకులు మాట్లాడుతూ పిల్లలు క్రీడా పోటీల్లో పాల్గొనడం వలన ఆరోగ్యం ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటుందని, ఆటల్లో గెలుపు ఓటమిలు సర్వసాధారణమన్నారు. విద్యార్థులంతా గేమ్స్ లో ఒకరి మీద ఒకరు ద్వేష భావాలు లేకుండా అందరం ఒకటే అనే భావనతో ముందుకు నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ టౌన్ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, ఆత్మకూరు రూరల్ మండల అధ్యక్షులు సుంకర పెంచల చౌదరి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి కేతా విజయభాస్కర్ రెడ్డి, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, తెలుగు రైతు సంఘ కార్యదర్శి మద్దినేని నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి రహిత సమాజాన్ని నిర్మించాలి :సామజిక వేత్త మాలకొండా రెడ్డి

విశాలాంధ్ర-కావలి : అవినీతి వ్యతిరేక చట్టాలవపై అవగాహన పెంచుకొని మహాత్మా గాంధీ కలలు కన్న అవినీతి రహిత సమాజాన్ని నిర్మించాలని లోక్ అదాలత్ సభ్యులు యం .మలకొండా రెడ్డి కోరారు. కావలి మండలం తుమ్మల పెంట గ్రామం లోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ కె. వి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అవినీతి నిర్మూలన పై శుక్రవారం ప్రతిజ్ఞ చేశారు.విజిలెన్స్ వారోత్సవాల సందర్భం గా మాలకొండారెడ్డి మాట్లాడుతూ అవినీతి వ్యతిరేక చట్టాల పై ప్రజలు అవగాహన పెంచుకోవాలి అని అన్నారు .మన దేశ ఆర్థిక , రాజకీయ ,సామజిక పురోగతి కి అవినీతి ఒక ప్రధాన అవరోధమని తెలిపారు . ముఖ్యంగా అవినీతి ని నియంత్రించడానికి లోక యుక్తా ద్వారా అవినీతి ని నిర్మూలించడానికి కృషి చేస్తున్నారని అన్నారు. లంచం ఇవ్వడం తీసుకోవడం నేరమన్నారు. పెరుగుతున్న అవినీతి ని నియంత్రణ చేయడానికి ప్రజా ప్రతినిధులు , పౌర సంస్థలు నిరంతరం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో బ్యాంకు ఆఫీసర్ యస్. శ్రావణి, బి. మహేంద్ర, బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

కార్మిక ఉద్యమాలకు దిక్సూచి ఏఐటియుసి

విశాలాంధ్ర-కావలి : కావలి కార్మిక హక్కుల కోసం కృషి చేస్తున్న ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కావలి పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఏఐటీయూసీ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట యూనియన్ అధ్యక్షులు ఎండ్లూరి ఆదినారాయణ జెండా ఆవిష్కరించారు .. భారతదేశంలో మొట్ట మొదట కార్మిక సంఘం 1920 అక్టోబర్ 31న దేశ వాణిజ్య రాజధాని అయిన ముంబై నగరంలో ఆవిర్భవించింది బ్రిటీష్ ప్రభుత్వం కార్మిక వర్గంపై దాడులు అర్ధాకలి నిర్బంధాలు అనిచివేత ఎదుర్కొంటూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించిందని కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు కార్మికుల హక్కులపై ఎన్నడూ లేని రీతిలో దాడులు చేస్తున్నాయని పెట్టుబడిదారుల కోసం మోడీ ప్రభుత్వం ప్రధాన దృష్టిని కేంద్రీకరించిందన్నారు వర్కర్స్ యూనియన్ తొలగింపుల్లో పూర్తి స్వేచ్ఛను యాజమాన్యాలకు ధారాదత్తం చేసే కుట్రలో ఉందన్నారు దేశంలో కార్మికులు సుదీర్ఘ పోరాటాలు చేసి నెత్తురు చిందించి ప్రాణ త్యాగం చేసి 1920 పురుడోసుకున్న నాటినుండి 44 రకాల కార్మిక చట్టాల రూపి శిల్పిగా

చరిత్రలో నిలిచిందన్నారు కార్మికులు కష్టించి సాధించిన చట్టాలను నాలుగు లేబర్ కోడ్ బిల్లులను బిజెపి సర్కార్ తీసుకొచ్చి బడా కార్పొరేట్ యాజమాన్యాలకు కట్టు బానిసలుగా మార్చే దుర్మార్గానికి పాల్పడుతుందన్నారు. నాలుగు లేబర్ కోడ్ బిల్లును రద్దు చేసి 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కనీస వేతనం రూ.26000 గా నిర్ణయించి అమలు చేయాలని కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని స్కీం వర్కర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లె అంకయ్య కార్యదర్శి టి వెంకటేష్ సిపిఐ నాయకులు ఎం వెంకటేశ్వర్లు దమ్ము దుర్గా బాబు చేవూరు కొండయ్య కే నాగరాజు పి బోస్ వై రవి పి శీను ప్రభావతి కే లక్ష్మమ్మ ఒలిపి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసిన 32 మంది శ్రీ వివేక డిగ్రీ కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర-కందుకూరు: పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం కందుకూరు పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో మొత్తం 127 మంది రక్తదానం చేయగా..అందులో బి.ఆర్.ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థల వారి శ్రీ వివేక డిగ్రీ కళాశాల విద్యార్థులు 32 మంది రక్తదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేసారు. ఈసందర్భంగా కందుకూరు డీఎస్పీ సిహెచ్‌వి.బి. సుబ్రహ్మణ్యం,బి.ఆర్.ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు,కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు,బి.నరేంద్రబాబు,ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, డిగ్రీ కళాశాల సిబ్బంది రాజారావు, వాసు,కందుకూరు సబ్ డివిజన్ పరిధిలో ఉన్న కందుకూరు సిఐ, గుడ్లూరు సి ఐ, కందుకూరు పట్టణ, కందుకూరు గ్రామీణ, ఉలవపాడు, గుడ్లూరు, లింగ సముద్రం, వి వి పాలెం పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, పోలీస్ స్టేషన్ సిబ్బంది, కందుకూరు నియోజకవర్గ ప్రజలు, విద్యార్థులు,స్వర్ణ స్వయం కృషి మానసిక, దివ్యాంగుల పాఠశాల సిబ్బంది, కందుకూరు రెడ్ క్రాస్ రక్త దాతల వాట్సప్ సభ్యులు,కావలి రెడ్ క్రాస్ సంస్థ సిబ్బంది, కందుకూరు గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ వారు,తదితరులు పాల్గొన్నారు.

సర్వేపల్లి ప్రజల అండగా వైయస్సార్సీపీ

విశాలాంధ్ర -మనుబోలు: మొంథా తుఫాను సందర్భంగా మనుబోలు మండలం చెర్లోపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు మోహన్ రామిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం గిరిజనులకు భోజన వసతి కల్పించారు. గిరిజనులు అందరికీ ఉదయాన్నే బ్రేక్ ఫాస్ట్ అందించి తమ సేవ భావం చాటుకున్నారు. పేద గిరిజన కష్టాలను గుర్తించి స్వయంగా ఆయనే ఆటోతో నడిచి వెళ్లి ఇంటింటా టిఫిన్ పంపిణీ చేశారు.గిరిజనులకు భోజన వసతి కల్పించిన మోహన్ రామిరెడ్డిని అభినందించిన మాజీ మంత్రి కాకాణి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, తుఫాన్ సందర్భంగా ప్రజలకు అవసరమైన సేవలు అందించినందుకు కాకాణి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

కల్చరల్ ఫెస్ట్‌లో మెరిసిన తెలుగు ఇండియన్ ఐడల్ ఫైనలిస్టులు

విశాలాంధ్ర-కందుకూరు: ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల ఆవరణ గురువారం సాయంత్రం సంగీతం, ఉత్సాహం, వెలుగులతో కళకళలాడింది. "కల్చరల్ ఫెస్ట్-2025"లో ఆహా ఓటిటి వేదికపై సంచలనం సృష్టించిన తెలుగు ఇండియన్ ఐడల్ ఫైనలిస్టులు ముఖ్య అతిథులుగా పాల్గొనడంతో క్యాంపస్ మొత్తం ఆనంద తరంగాలతో మార్మోగిపోయింది.ఫైనలిస్టులు ధీరజ్, పవన్ కళ్యాణ్, బృంద, శ్రేష్ఠి తమ మధుర గానాలతో విద్యార్థులను మంత్రముగ్ధులను చేశారు. ఒక్కో పాట ముగిసినప్పుడల్లా చప్పట్లు, హర్షధ్వానాలు మార్మోగాయి. ముఖ్యంగా "హ్యాపీ డేస్" పాటకు వందలాది మొబైల్ లైట్లు వెలిగించి విద్యార్థులు సృష్టించిన దృశ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.కళాశాల కరస్పాండెంట్ కె.విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ కొత్త ఉత్తేజాన్ని అందించి చదువుపై మరింత దృష్టి పెట్టేందుకు దోహదం చేస్తాయి," అన్నారు.సింగింగ్ టీమ్ మాట్లాడుతూ, "ప్రకాశం విద్యార్థుల ఉత్సాహం మమ్మల్ని ఆశ్చర్యపరిచింది. వాళ్ల స్పందనతో మేము మరింత ఉత్సాహంగా పాడాం. ఇది మాకు అద్భుతమైన అనుభవం," అన్నారు.కళాశాల ప్రిన్సిపల్ చదలవాడ రవి కుమార్ మాట్లాడుతూ, "సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తాయి. ఇవి వారి సమగ్రాభివృద్ధికి తోడ్పడతాయి," అన్నారు. కార్యక్రమం అనంతరం కళాశాల మేనేజ్‌మెంట్, తెలుగు ఇండియన్ ఐడల్ టీమ్‌ను సత్కరించి, కృతజ్ఞతలు తెలిపింది. అలాగే విద్యార్థులు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించినందుకు కళాశాల మేనేజ్మెంట్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కల్చరల్ ఫెస్ట్ లో వైస్ ప్రిన్సిపల్ హరిబాబు, అకడమిక్ ఇన్‌చార్జ్ ఎస్.ఎన్. మీరావలి, కల్చరల్ క్లబ్ ఇన్‌చార్జ్ డా. పావని, హెచ్‌ఓడీలు, అధ్యాపకులు విద్యార్థులతో పాల్గొన్నారు. విద్యార్థుల ఉత్సాహం, అధ్యాపకుల అంకిత భావం, గాయకుల ప్రతిభతో ఆ సాయంత్రం నిజమైన సంగీతోత్సవంగా మారిపోయింది.

పుట్టగొడుగుల ఉత్పత్తిపై శిక్షణ

విశాలాంధ్ర-చేజర్ల : నవంబర్ 3-4 తేదీలలో కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరులో పుట్టగొడుగుల ఉత్పత్తిపైన రెండు రోజులు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నాం అని సమన్వయకర్త డా. జి. ఎల్. శివ జ్యోతి గారు తెలిపారు. ఆర్య పథకంలో భాగంగ గ్రామీణ యువతకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో డి.విజయ్ కుమార్ నాయక్, శాస్త్రవేత్త నెల్లూరు జిల్లాకు అనువైన పాల పుట్టగొడుగులు, ముత్యపుచిప్ప పుట్టగొడుగుల ఉత్పత్తిపైన తరగతిగదిలోనూ మరియు క్షేత్ర స్థాయిలోను శిక్షణ ఇవ్వనున్నారు. ముందుగా పేరు నమోదుచేసుకోవడానికి 9490004254 నంబర్‌కి సంప్రదించాలి. కృషి విజ్ఞాన కేంద్రం, మినీ బైపాస్ రోడ్డు, ధావత్ రెస్టారెంట్ ఎదురుగా, వినాయక గుడి పక్కన చిరునామాను సంప్రదించగలరు.

ఉద్యమంలా కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర-చేజర్ల : ఆత్మకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి వారి ఆదేశానుసారం చెజర్ల మండలం కోలపనాయుడు పల్లి గ్రామంలో మండల కన్వీనర్ బోయిళ్ల మాల కొండ రెడ్డి, జడ్పిటిసి సబ్యులు పీర్ల పార్థ సారథి ఆద్వర్యంలో కోటి సంతకాల సేకరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పార్టీ అభిమానులు పాల్గొన్నారు

ఎన్‌సిసి క్యాడెట్ల ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఏకతా దివస్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: 10 ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్సిసి నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్, కమాండింగ్ ఆఫీసర్ గణేష్ గొదంగవే ఆదేశాల మేరకు మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ వెంగళరావు నగర్ నెల్లూరు కెఎన్ఆర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ బీవీ నగర్ నెల్లూరు ఎన్సిసి సెకండ్ ఆఫీసర్లుగుండాల నరేంద్రబాబు సివి నాగరాజుల సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, ఉక్కుమనిషి, భారతరత్న, భారతదేశ తొలి ఉప ప్రధాని, హెూంమంత్రి, సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ వెంగళ నగర్ నుంచి మెయిన్ రోడ్ కరెంట్ ఆఫీస్ సెంటర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు గుండాల నరేంద్రబాబు ఆధ్వర్యంలో ఎన్సిసి క్యాడేట్లు ర్యాలీ చేశారు. కె ఎన్ ఆర్ మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ బీవీ నగర్ నుంచి సివి నాగరాజు ఆధ్వర్యంలో కరెంట్ ఆఫీస్ కూడలి వద్ద గల సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు ఎన్సిసి క్యాడెట్లుర్యాలీనిర్వహించారు. అనంతరం వారి కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎన్సిసి ఆఫీసర్ గుండాలనరేంద్రబాబు మాట్లాడుతూ భారతదేశానికి తొలి ఉప ప్రధానిగా హెూం శాఖ మంత్రిగా ఎన్నో విశిష్ట సేవలు అందించారని భారతదేశంలో కలవడానికి ఇష్టపడని 562 సంస్థానాలను అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించారన్నారు.గుజరాత్ రాష్ట్రంలో నర్మదా నది ఒడ్డున అత్యంత ఎత్తైన పటేల్ విగ్రహాన్ని నిర్మించి వారికి ఘన నివాళులు అర్పించారని భారత దేశ సమైక్యతకు వారు చేసిన కృషిని ఎప్పటికీ మరువరానిదన్నారు. ఈ కార్యక్రమంలో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు, సెట్నెల్ సీఈవో నాగేశ్వర రావు, ఎన్సిసి పిఐ స్టాఫ్ పెట్టి ఆఫీసర్ లక్ష్మణ కుమార్,ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాల సంతపేట ఎన్సిసిథర్డ్ఆఫీసర్డి.పెంచలయ్య, ఎన్సిసి క్యాడెట్లు విరివిగా పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు.